క్లుప్తంగా

ఉచిత కంటివైద్యశిబిరం



కోస్గి: జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, లయన్స్‌క్లబ్ కోస్గి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతమైంది. స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో గురువారం నిర్వహించిన ఈ శిబిరంలో నేత్ర వైద్యులు భాస్కర్‌గౌడ్ 50మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 30మందికి కంటిలో శుక్లాలు గుర్తించారు. కంటి సమస్యలు ఉన్న వారికి పాలమూరులోని లయన్ రాంరెడ్డి కంటి ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బెజ్జు వెంకట్రాములు, కొటాల్ శంకర్, ప్రతినిధులు వెన్న శేఖర్, మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

టీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక



ధన్వాడ: టీఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడిగా ఎలుక బాల్‌రాజ్ ఎంపికైయారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడు ఇటుక రాజు అధ్యక్షతన ఎలుక బాల్‌రాజును జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు.. బాల్‌రాజ్ మాట్లాడుతూ.. మాదిగాల రాజ్యాధికారం కోసం కృషిచేస్తానని అంబేద్కర్ అభయ హస్తం పథకం వెంటనే ప్రభుత్వం తీసుకొచ్చేలా కృషి చేస్తానని అన్నారు.

'సెలవు రద్దు చేయడం సరికాదు'

నారాయణపేట రూరల్ : హిందువుల పవిత్ర పండగైన శివరాత్రి సాధారణ సెలవును రద్దు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు వీహెచ్‌పీ నాయకులు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రంజాన్ మాసం సందర్భంగా ప్ర త్యేక సమయాలను కేటాయించడంపై ఉన్న శ్రద్ధ హిందువుల పండగలపై లేకపోవడం దు ర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. మంగలి నర్సి ంహులు, ప్రవీణ్‌కుమార్, వడ్ల శ్రవణ్ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

మాగనూర్: మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో కొంత మంది డబ్బులు పందెం పెట్టుకొని పేకాట ఆడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి రూ. 3200 నగదు, మూడు సెల్‌ఫోన్స్ స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. ఈ మేరకు.. ఎస్ఐ ఎండీ అబ్దుల్‌ఖాదర్ మాట్లాడుతూ.. పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు వెంకటయ్య, పెద్దపల్లి శంకరప్ప, మంగళి సురేష్‌లపై కేసునమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

13న మందకృష్ణ మాదిగ రాక

మక్తల్: పాలమూరు జిల్లా కేంద్రంలో ఈ నెల 13న మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కర్రెప్ప గురువారం తెలిపారు. పట్టణంలోని గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లా ఎమ్మార్పీఎస్, ఏఎస్ఎఫ్ మాదిగలు అందరు పాల్గొని విజయవతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్తిక్, కల్యాన్‌మాదిగ, వెంకటయ్య, గుడిసే వెంకటయ్య, భూమారెడ్డి, కృష్ణమాదిగ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఉద్యోగాలు సాధించిన మహిళ

దామరగిద్ద: మండల కేంద్రానికి చెందిన మధ్య తరగతి కుటుంబానికి చెందిన గృహిణి గురుకుల పోస్టుల్లో రెండు ఉద్యోగాలు సాధించింది. దామరగిద్ద గ్రామానికి చెందిన బబితమహేష్ క్షీరసాగర్ ఇటీవల టీఆర్ఈఐ-ఆర్‌బీ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో గురుకుల ఉద్యోగాల్లో రెండు పోస్టులకు ఎంపికైంది. పట్టుదలతో చదివి ఒకే నోటిఫికేషన్‌లో రెండు పోస్టులు సాధించడంపై పలువురు అభినందిస్తున్నారు.

ఎస్ఐగా శ్రీనివాసులు

ఊట్కూరు: మండల ఎస్ఐగా బి. శ్రీనివాసులు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ గోకరి మహబూబ్‌నగర్‌కు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు.. విధుల్లో చేరిన ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, మండల ప్రజలు సహకరించాలని కోరారు.

మార్మోగిన శివనామస్మరణ

మాగనూర్: మండలంలోని తళంకేరిలో గురువారం శివనామస్మరణతో గ్రామం మార్మోగింది. శివస్వాములు అంతకుముందు గ్రామంలోని శివాలయంతో పాటు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. ఇరుముడి కట్టుకుని ఊరేగింపుగా శ్రీశైలానికి బయలు దేరి వెళ్లారు.



అతివలకు అండగా.. ఆపదలో అమ్మలా..

- బాధితులకు 'సఖి' భరోసా



బాధితులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సిబ్బంది

నారాయణపేట రూరల్: మానసికంగా, శారీరకంగా వివక్షకు గురౌతున్న మహిళలు, బాలికలకు మేమున్నాం అంటు అండగా నిలుస్తోంది సఖి కేంద్రం. వారికి అన్ని రకాల సహాయ సహకారాలు ఒకే చోట అందిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 2019 నవంబర్‌లో సఖి కేంద్రం ప్రారంభమైంది. కౌన్సెలింగ్, న్యాయ సేవలు, కేసు నమోదు, పోలీసు సాయం, వైద్య సేవలు, తాత్కాలిక వసతి కల్పించడం చేస్తున్నారు. గృహహింస, లైంగిక వేధింపులు, అక్రమ రవాణా, లైంగికదాడులు, యాసిడ్ దాడులు, బాల్యవివాహాలు తదితర బాధితులకు ఈ కేంద్రం ద్వారా అవసరమైన సాయం అందిస్తున్నారు. ఆపదలో ఆదుకుని వసతి, సామాజిక న్యాయ సేవలు, ఆర్థిక పునరావాసం అందిస్తారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు వాహనం ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది.

ఇప్పటి వరకు నమోదైన కేసులు

పోలీసుల సహకారం	న్యాయపరమైన సాయం	సాధారణ కౌన్సెలింగ్	మెడికల్ సహకారం	వెల్‌కమ్ కిట్‌లు	నివాసం	రెస్క్యూ కేసులు	కోర్టుకు పంపినవి
36	41	212	24	102	102	5	5

బాలికలకు భరోసా



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీమ్స్ బృందం

నారాయణపేట రూరల్: అభం, శుభం తెలియని బాలికలు, చిన్నారులపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. ఎన్ని చట్టాలు ఉన్నా ఆశించిన మార్పు రావడంలేదు. చాలామంది భయపడి నేరం చేసిన వారిపై ఫిర్యాదులు చేయడం లేదు. మరికొందరు పరువుపోతుందని మిన్నకుంటున్నారు. దీంతో బాధితులకు న్యాయం లభించడంలేదు. ఈ నేపథ్యంలో నేరగాళ్ల నుంచి బాలికలను రక్షించడం. నేరం చేస్తే శిక్షించడానికి ప్రత్యేకంగా షీ టీమ్స్ రంగంలోకి వచ్చాయి. ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచేందుకు తాజాగా యాప్ రూపొందించారు. గూగుల్ ప్లే స్టోర్‌లో పీటీసీఎస్‌ట ఈబీట ఎక్స్ (పోక్సో ఈ బాక్స్) అని టైప్ చేస్తే యాప్ కనిపిస్తుంది. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకుని ఎన్‌సీపీఆర్.జీవీట.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఫిర్యాదు చేయాలి. కేంద్ర ప్రభుత్వం బాలికల రక్షణకు ఢిల్లీ కేంద్రంగా చర్యలు ప్రారంభించింది. ప్రత్యేక బృందం పర్యవేక్షణలో ఇది పనిచేస్తుంది. ఎస్పీగా ఎన్.వెంకటేశ్వర్లు బాధ్యత తీసుకున్న తర్వాత ఎస్ఐ ర్యాంకు అధికారిని ప్రత్యేకంగా బాధ్యతలు అప్పగించి షీటీమ్ వ్యవస్థను బలోపేతం చేశారు. ఎన్నికల వేళ బదిలీల్లో ఆయన స్థానంలో వచ్చిన ఎస్పీ యోగేష్ గౌతమ్ సైతం అదే ఒరవడిని కొనసాగించారు. ప్రస్తుతం ఒక ఏఎస్ఐ స్థాయి అధికారి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 328 హాట్ స్పాట్లుగా గుర్తించి మహిళా పోలీసు సిబ్బంది రద్దీ ప్రాంతాల్లో మఫ్టీలో తిరుగుతూ తనిఖీ చేస్తున్నారు. ఏవైనా ఇబ్బందులు వస్తే డయల్ 100తో పాటు 79010 22492ను సంప్రదించాలని, కంట్రోల్ రూం 9492441100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు.

షీటీమ్ వివరాలు..

పీటీ కేసులు	ఎఫ్ఐఆర్	కౌన్సెలింగ్
38	2	39
అవగాహన సదస్సులు	85	

నాణ్యమైన భోజనం అందించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ జయరాములు

మద్దూరు: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ జయరాములు వంట ఏజెన్సీ మహిళలకు సూచించారు. గురువారం మండలంలోని పర్సపూర్ ప్రాథమిక పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి భోజనం పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచించారు. అలాగే మండలంలోని నాగిరెడ్డిపల్లి పార్కును, నర్సరీని పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో పనులపై సమీక్ష నిర్వహించి గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ సిద్దేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్థితిగతులపై సర్వే



ఆర్థిక స్థితి గతుల సర్వే చేస్తున్న విద్యార్థులు

నర్వ: గ్రామీణ ప్రజల ఆర్థిక స్థితిగతులపై పాలమూరు యూనివర్సిటీ మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ విద్యార్థులు రాంపూర్‌లో సర్వే నిర్వహించారు. గురువారం ఇంటింటికీ వెళ్లిసర్వే నిర్వహించారు. బీడీ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల ఆర్థిక పరిస్థితులను వారిని అడిగి తెలుసుకున్నారు. గ్రామ రైతులు సాగు చేస్తున్న ఫామాయిల్ పంటలను పరిశీలించారు. గ్రామంలోని వివిధ కుల వృత్తుల వారి ఆర్థిక పరిస్థితులపై సర్వే చేపట్టారు. అనంతరం పంచాయతీ సిబ్బంది గ్రామంలో సేకరించిన చెత్తను వర్మికంపోస్టు ఎరువులను తయారు చేయు విధానాన్ని డంపింగ్‌యార్డు వద్దకు వెళ్లి పరిశీలించారు. సర్వేలో ప్రొఫెసర్‌లు డా.పర్వతాలు, డా. మాధురి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మోదీ ప్రభుత్వం రావాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

ధన్వాడ: మరోసారి నరేంద్ర మోదీని గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సామాజిక సమ్మేళనం నిర్వహించారు. ఈమేరకు.. ఆయన మాట్లాడుతూ.. దేశంలో పేదరికం నిర్మూలనకోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. రవికుమార్, రాష్ట్ర నాయకులు పంది రామచంద్రయ్య, నారాయణ, కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్, ఉమేష్ కుమార్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు పాండు నాయక్, ఎంపీటీసీ మాదవి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



నారాయణపేట రూరల్ : మండలంలోని బండగొండ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హింది ఉపాధ్యాయుడు సుదర్శన్ తన 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా 170మంది విద్యార్థులకు ప్లేట్లను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీద విద్యార్థులకు తోడ్పాటును అందించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శంకర్‌నాయక్, టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

కోస్గి: పట్టణంలోని తిమ్మన బావి శివాంజనేయ స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శివ మాలధారణ చేసిన స్వాములు రుద్రాక్షాల మఠం అమరలింగస్వామి ఆధ్వర్యంలో గురువారం శివపార్వతుల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా తెల్లవారుజాము నుంచి గణపతిపూజ, గౌరి పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, అంకురారోపణం నిర్వహించారు. మధ్యాహ్నం మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఉత్సవ మూర్తులకు అభిషేకం చేసి వీరభద్రస్వామి ఆలయం నుంచి దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు డీటీఎస్ రాము, తెలుగు నరేష్, కోడిగంటి హరి, మాసుల రాధా, డాకు బాల్‌రాజ్, కూర మల్లారెడ్డి, హస్నాబాద్ అంజి, కూర నరేష్ పాల్గొన్నారు.

నేడు ఉమామహేశ్వర కల్యాణోత్సవం

మక్తల్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గురువారం పట్టణంలోని అజాద్‌నగర్‌లో శ్రీ ఉమామహేశ్వర ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరణ చేశారు. శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు మహా రుద్రభిషేకం, రాత్రి 9గంటలకు ఉమామహేశ్వరుల కల్యాణోత్సవం జరుగుతుందని ఆలయ ప్రసిద్ధరామయ్య తెలిపారు. భక్తులు సంఖ్యలో అధిక పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



మరికల్‌లో తహసీల్దార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది



మద్దూర్‌లో..

అన్నిరంగాల్లో రాణించాలి

రేపటికి ముందడుగు



నారాయణపేటలో విద్యార్థులను సన్మానిస్తున్న లెక్చరర్లు

నారాయణపేట రూరల్ : పట్టణంలోని స్వూర్తిడిగ్రీ కళాశాలలో గురువారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పనిచేస్తున్న మహిళా ఉపన్యాసకులను సన్మానించారు. ప్రిన్సిపాల్ పద్మ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు పెద్ద శక్తిగా మారారని, ప్రతీ రంగంలో దూసుకుని వెళ్తున్నారని చెప్పారు. అంతకుముందు దప్మశ్రీ అవార్డు గ్రహిత దాసరి కొండప్పను, నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన కళాశాల పూర్వవిద్యార్థి కాశప్ప, మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి కళాశాల లెక్చరర్ అన్నపూర్ణలను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించారు. వివిధ సెమిస్టర్‌లలో అత్యధిక మార్కులు సాధించినవిద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో యాజమాన్య సభ్యులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

మరికల్: అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో మహిళ ఉద్యోగులను సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ మేరకు.. తహసీల్దార్ సునీతతో పాటు ఇతర మహిళ సిబ్బందిని ఆర్ఐలు శ్రీశైలం, సుధాకర్‌రెడ్డి సత్కారించారు. అనంతరం వారు మాట్లాడుతు మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ముందుండాలని సూచించారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ అసిస్టెంట్ గోపాల్‌రావు, సిబ్బంది మురళీగౌడ్, హన్మంతు, శ్రీను, రఘు, రవి, పాల్గొన్నారు.

దామరగిద్ద: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎస్‌బీఐ మేనేజర్ జైపాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ కంజూమర్ సర్వీస్ పాయింట్ (సీఎస్‌పీ)లో మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు.. బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో సీఎస్‌పీ నిర్వహకురాలు కల్పన కేక్‌కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతు మహిళలు స్వయం ఉపాధితో పాటు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో సీఎస్‌పీ నిర్వాహకులు రమేష్, ఎస్‌బీఐ బ్యాంక్ సిబ్బంది, నరేష్, మహిళ సంఘాల సభ్యులు రజిత, బస్సమ్మ, వెంకటమ్మ, నరేష్ తదతరులు పాల్గొన్నారు.

మద్దూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి మండల కేంద్రంలో పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు గురువారం పరుగు పందెం, మ్యూజికల్‌చైర్స్, పాటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి కొత్తపల్లి తహసీల్దార్ అనిల్‌కుమార్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సుధామాదురి, ఆంజనేయరెడ్డి, అంజిలయ్య, భీంమేష్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మాగనూర్: అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని వడ్వాట్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం విజయశ్రీ మాట్లాడుతూ.. అమ్మయిలని చిన్న చూపు వద్దని ఆడ పిల్లలను చదివించి వారిని ఉన్నత స్థానంలో నిలబెట్టిందుకు ముందుకు రావలన్నారు. అనిత, వెంకటేష్, సూర్యచంద్ర, వరలక్ష్మి, స్వరూప పాల్గొన్నారు.

రేణుకాదేవికి సన్మానం

మక్తల్: మహిళ దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని ఇంటర్‌మీడియట్ పరీక్షల నిర్వహణ అధికారిణి రేణుకాదేవికి మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి, ఉపాధ్యాయులు మారుతి, నీలి శ్రీనివాసులు, అబ్దుల్ రహీం, మురళీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయానికి తగ్గట్టుగా..

- ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నలుగురు అక్కాచెల్లెళ్లు



నలుగురు కుమార్తెలతో తల్లిదండ్రులు

మక్తల్: తల్లిదండ్రుల ఆశయానికి అనుగుణంగా నలుగురు అక్కాచెల్లెళ్లు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, అందరి మన్ననలు పొందుతున్నారు. తల్లిదండ్రులకు భారం కాకుండా పట్టుదలతో చదివి, తమ కాళ్లపై తాము నిలబడ్డారు. పట్టణంలోని ఎల్లమ్మకుంటకు చెందిన రిటైర్డ్ పీఈటీ గోపాలం, వెంకటమ్మ దంపతులకు నలుగురు కూతుళ్లు రూప, దీప, శిల్ప, పుష్ప ఉన్నారు. వారందరూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, తల్లిదండ్రులకు అండగా నిలుస్తున్నారు. పెద్దకూతురు బి.రూప కర్ని పాఠశాలల్లో పీఈటీగా 2009లో ఉద్యోగం సాధించగా.. రెండో కూతురు దీప 2012లో ఎస్‌జీటీగా ఎంపికై మాగనూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నారు. మూడో కూతరు శిల్ప 2017లో వెటర్నరీ అసిస్టెంట్‌గా, నాల్గో కూతరు బి.పుష్ప 2020లో పీఈటీగా ఎంపికయ్యారు.



దామరగిద్దలో..



మాగనూర్‌లో..



మక్తల్‌లో..

విజేతలకు బహుమతుల అందజేత



నారాయణపేట రూరల్ : మండలంలోని జాజాపూర్ జెడ్పీ స్కూల్‌లో గురువారం ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోషల్ టీచర్ మాధవి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో డీఎస్ఓ భాను ప్రకాష్, విజయ్, మధుసూదన్‌రావు, లక్ష్మణ్, శిరీష, నిర్మల, సురేఖ, కృష్ణవేణి పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

నర్వ: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలను వేయించాలని మండల పశువైద్యులు డా. అశోక్ అన్నారు. శుక్రవారం జక్కన్నపల్లి, సీపూర్ గ్రామాల్లో నిర్వహించే ప్రత్యేక పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు పశుపోషకులు తప్పకుండా నివారణ టీకాలను వేయించాలన్నారు.

మద్దూరు: పశువైద్యశాఖ ఆధ్వర్యంలో మండలంలోని నిడ్జింత, మేడికుంటతాండాలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ గురువారం టీకాలు వేశారు. 91ఆవులకు, 29గేదెలకు టీకాలు వేసినట్లు పశువైద్యురాలు విశాల తెలిపారు. పాడి రైతులు టీకాలు పశువులకు వేయించాలని సూచించారు. పశువైద్య సిబ్బంది రాజశేఖర్, యుద్ధం, ఆయా గ్రామాల గోపాల మిత్రలు పాల్గొన్నారు.

రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

మక్తల్: రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా విధులు చేపట్టిన ఒవెదుల్లా కొత్వాల్‌ను గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆయనను కలిసి శాలు వాతో సన్మానం చేశారు. ఎమ్మెల్యేతో పాటు నాయ కులు సాధిక్, మైనోద్దిన్ తదితరులు ఉన్నారు.

జామియా మసీదు ప్రారంభం

మండలంలోని జక్లేర్‌లో గురువారం నూతనంగా నిర్మాణం చేపట్టిన జామీయా మసీదును ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా సయ్యద్, ఆలీసాబ్, అబ్దుల్ నసీర్, సయ్యద్ పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



బలభద్రాయపల్లిలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



దామరగిద్దలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

నారాయణపేట రూరల్: మండలంలోని బైరంకొండ ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం చక్కటి విద్యాబోధన చేసిన వారికి గ్రామ పెద్దలు హాజరై బహుమతులు అందించారు. అలాగే పట్టణంలోని రామాలయం శిశుమందిర్ పాఠశాల గురువారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని ముస్తాపేట్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు హెచ్‌ఎం సమక్షంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం హెచ్‌ఎం ప్రతిభను చాటిని విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు శంకర్‌చారి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోస్గి: గుండుమాల్ మండల పరిధిలోని బలభద్రాయపల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బోధనలో ప్రతిభ కనబర్చిన వారికి పాఠశాల తరుపున బహుమతులు అందజేశారు. అలాగే మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎం పవన్ కుమార్, హెచ్‌ఎం విష్ణుచారి, సీఆర్పీ దస్తయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మాగనూర్: మండల పరిధిలోని మందిపల్లి మండల ప్రాథమికొన్నత పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వాహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం హెచ్‌ఎం తిమ్మన్న మాట్లాడుతూ ఉన్నత విలువలను చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు పరమేశ్వరి, సరిత, రవికుమార్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని ఆయా పాఠశాల విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. డీఈఓగా శ్రీనివాసులు, కలెక్టర్‌గా అర్చన, హెచ్‌ఎంగా యస్వంత్‌రెడ్డి వ్యవహరించారు. అనంతరం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వివిధ పాత్రలలో ఉత్తమంగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం సూరం వెంకటేష్, ఉపా ధ్యాయులు రఘువర్మ, విష్ణు, వలంటీర్లు నవీన, అంజలి పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని సంతబజార్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. హెచ్‌ఎం బాలరాజు మాట్లాడుతూ.. చక్కగా పాఠాలు బోధించిన వారికి అభినందించారు. ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పుష్పలత, సౌజన్య, మౌళిక, స్రవంతి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.



మందిపల్లిలో..



నర్వలో..

వరి పంటను పరిశీలించాలి

మరికల్: ఎండిన వరి పంటలను ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులచే పరిశీలన చేయించాలని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య, యూత్ మండల అధ్యక్షుడు రాజేష్ అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ యాసంగిలో వ్యవసాయ బోర్లపై ఆధారపడి వరిసాగు చేసిన రైతుల పరిస్థితి ప్రస్తుతం భూ గర్భజలం తగ్గడంతో చేతికొచ్చిన పంటలు ఎండుతున్నాయన్నారు. ఎకరాకు రూ. 30వేల చొప్పున పెట్టుబడి నష్టం వచ్చిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పంటల వివరాలను సేకరించి బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.